ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

బుధవారం, 3 జూలై 2024 www.prajaaswaramdaily.com 4 PM

రాజ్యసభలో ప్రతిపక్షాల రచ్చ.. వాకౌట్

న్యూఢిల్లీ, జూలై 2 (ప్రజాస్వరం): ప్రతిపక్షాలు రాజ్యసభను అవమానపర్యాయని ప్రధాని మోదీ మండిపడ్డారు. ప్రధాని మోదీ నేడు రాజ్యసభలో మాట్లాడుతుండగా విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రసంగంపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు గట్టిగట్టిగా నినాదాలు చేశారు. వారి ఆందోళన నడుమే మోదీ ప్రసంగం కొనసాగించగా ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వెళ్లిపోయారు. దీనిపై రాజ్యసభ ఛైర్మన్ మాట్లాడుతూ విపక్ష నేతలు సభను కాదు.. మర్యాదను విడిచి వెళ్లారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించారని అన్నారు. రాజ్యాంగం అనేది చేతిలో పుస్తకం కాదు. జీవితానికి మార్గదర్శకమని మండిపడ్డారు.

చల్లటి కబురు

దేశంమంతా విస్తరించిన రుతుపవనాలు

హైదరాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) : తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు ప్రధానంగా పశ్చిమ మరియు నైరుతి దిశల నుండి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రంలో కింది స్థాయి గాలులు పశ్చిమ, నైరుతి దిశ నుండి వస్తున్నాయి. ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో స్థిరమైన ఈదురుగాలులు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉం టుంది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు సాయంత్రం, రాత్రి సమయాల్లో ఈదురు గాలులు (30 నుంచి 40 కిలో మీటర్లు) వీచే అవకాశం ఉంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా 33 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 10 - 14 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ట ఉష్ణోగ్రత 30.7 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 24.6 డిగ్రీ లుగా నమోదైంది. 77 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. నైరుతి రుతుపవనాలు దేశంలోని అన్ని ప్రాం తాలకు జూలై 8 నాటికి విస్తరించాల్సి ఉండగా.. ఈ ఏడాది మాత్రం భిన్నం గా జూలై 2నాటికే విస్తరించాయని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఏపీ, యానాం మీదుగా దిగువ ట్రోపోస్ఫిరిక్ నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయని తెలి పారు.అమరావతి వాతావరణ విభా గం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవ కాశం ఉంది.దక్షిణ కోస్తాలోనూ ఓ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవ కాశం ఉంది. ఈదురు గాలులు కొన్ని చోట్ల 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో కూడా వీచే అవకాశం ఉంద ని అధికారులు తెలిపారు.రాయలసీమ లోనూ ఉరుములతో కూడిన మెరుపు లు ఒకటి లేదా రెండు చోట్ల సంభ వించే అవకాశం ఉంది. ఈదు రు గా లులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో వీచేఅవకాశం ఉంది.

ముహూర్తం ఖరారు!

ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్

పార్టీ అధిష్ఠానంతో భేటీ కానున్న రేవంత్

4న కేబినేట్ విస్తరణ.. నలుగురికి అవకాశం

టీపీసీసీ అధ్యక్షుడి ఎంపికపైనా చర్చ!

హైదరాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తిన పర్యటన చేపట్టారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి నేడు పార్టీ అధిష్ఠానంతో భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, చేరికలు తదితర అంశాలపైసీఎం పార్టీ పెద్దలతో చర్చించనున్నారు. మంత్రి విస్తరణతో బాటు కేబినెట్ ప్రక్షాళనకు పార్టీ అధిష్ఠానం చేత ఆమోదముద్ర వేయించుకునేందుకే సీఎం హస్తినకు రావటంతో నేటి ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. జులై 2న ఏకాదశి కావటంతో ఆరోజు కేబినెట్ విస్తరణ చేయాలని ముందుగా కొందరు సూచించినా, మంగళవారం కావటంతో దీనిని గురువారానికి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. త్రయోదశి, గురువారం కలిసి వచ్చిన కారణంగా 4 న ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, అందులో ప్రస్తుతం నాలుగు బెర్త్‌లను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ఇప్పటి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు గనుక ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఆ జిల్లాలకు అవకాశం రావచ్చని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణతో బాటు మంత్రి వర్గ ప్రక్షాళన కూడా చేపట్టనున్నారు. మంత్రుల ప్రస్తుత శాఖల్లో మార్పులు చేర్పులు జరగనున్నాయి.

కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపిక

పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి మూడేళ్ల పదవీ కాలం పూర్తయిన వేళ.. కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపిక కోసం ఇప్పటికే ఇప్పటికే టీపీసీసీ అభిప్రాయాలను సేకరించిన అధిష్ఠానం మొత్తంగా దీనిపై ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై గతవారమే సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలోని పెద్దలకు తమ అభిప్రాయాలను వివరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ మంగళవారం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

నేడే కాంగ్రెస్‌లోకి కేకే

రేవంత్‌తో పాటు ఢిల్లీకి.. ఖర్గే సమక్షంలో చేరిక

బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు కాంగ్రెస్ లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఇవాళ రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కేకే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్లో చేరిక నేపథ్యంలో కేకే తన ఎంపీ పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కేకే కూతురు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి బీఆర్ఎస్‌ను వీడి.. మే నెలలోనే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

అనర్హత పిటిషన్లపై విచారణ వాయిదా

హైదరాబాద్, జూలై 2 (ప్రజాస్వరం) తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బీఆర్ ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన వారిపై హైకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిని అనర్హులుగా ప్రకటించాలంటూ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అయితే ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణ కోసం సోమవారానికి వాయిదా వేసింది.

రైలు ఢీకొని వృద్ధుడు దుర్మరణం

మేడ్చల్, (ప్రజాస్వరం) : రైలు పట్టాలు దాటుతున్న ఓ వృద్ధుడిని రైలు ఢీకొట్టి, మృతదేహంతో వేలాడుకుంటూ ఘట్కేసర్ రైల్వే స్టేషన్ వరకు తీసుకువచ్చింది. రైల్ కింద వ్యక్తి రైల్ కి వేలాడుకుంటూ ఘట్ కేసర్ రైల్వే స్టేషన్ కి వచ్చిన ఘటన అక్క డ చూసే వారిని కన్నీటి ని తెప్పించింది. బీబీనగర్-ఘటికేసర్ రైల్వేస్టేషన్ మధ్య ఓ గుర్తుతెలియని వృద్ధుడు రైలు పట్టాలు దాటుతుండగా వరంగల్ వైపు నుంచి వస్తున్న రైలు ఢీకొ ట్టింది. ఈ ప్రమాదం లో వృద్ధుడు రైలు ముం దుబాగాని కి చిక్కుకొని ఐదు కిలోమీటర్ల మేరకు రైలు లాక్కొం చింది. గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అం దించడంతో ఘటికేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలును ఆపి వృద్ధుని వెలికి తీశారు. నీలం రంగు చొక్కా, ఆరేంజ్ రంగు లుంగీ, కుడిచేతికి కడెం ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

గురుకులంలో సీటు రాలేదని..

మేడ్చల్, జూలై 3 (ప్రజాస్వరం) ఓ పేదింటి కుటుంబానికి చెందిన 12 ఏళ్ల బాలుడు ఐదవ తరగతి గురుకులలో అడ్మిషన్ రాలేదనే మనస్తాపంతో ఉరి వేసుకొని బలవన్మరణం. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ లోని శివారెడ్డిగూడ లో సంఘటన జరిగింది. ఈదు ల గంటి ఇందిర కు రాజు ఆమె 12ఏళ్ల కుమారుడు వున్నాడు. బాలుడు రాజు బొల్లారంలోని గవర్నమెంట్ స్కూల్లో హాస్టల్ లో ఉంటూ నాలుగో తరగతి చదివాడు.ఐదో తరగతిలో బొల్లారం గవర్నమెంట్ స్కూ ల్లో హాస్టల్ వసతి లేదని తల్లి ఇందిర మహబూబాబాబాద్ లోని గురుకుల పాఠశాలలో అడ్మిష న్ కోరకు రాజును తీసుకొని వెళ్ళింది.మహబూబాబాద్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ కోరకు రాజు ను అక్కడి సిబ్బంది వేసిన ప్ర శ్నలకు సమాధానం చెప్పక పోవడంతో అడ్మిషన్ రాదు. ఎక్కడైనా వేరే స్కూల్ లో చేర్పించండి అని సిబ్బంది చెప్పారు. మహబూబాబాద్ నుండి ఘట్ కేసర్ లోని శివా రెడ్డి గూడ కి ఇందిర, రాజు వచ్చారు. అడ్మిషన్ రాలేదని తల్లికి చెప్పుకుంటూ బాధ పడిన రాజు మనస్తాపంతో ఉరి వేసుకుని చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు బాలు డు డెడ్ బాడీని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.